క్లుప్తంగా

సిద్ధం సభను జయప్రదం చేయాలి

ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య



నగరం: అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ఈనెల 10వ తేదీ నిర్వహించనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ వలంటీర్లలకు నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలో పాల్గొంటారన్నారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే విధంగా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కృషి చేయాలన్నారు. సిద్ధం సభ విజయవంతమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ కోరారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

చెరుకుపల్లి: విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవని గుంటూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీఎల్ఎస్ మూర్తి హెచ్చరించారు. మండలంలో విద్యుత్ శాఖ, విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈఈ మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో విజిలెన్స్ అధికారులు 44 బృందాలుగా ఏర్పడి విద్యుత్ తనిఖీలు నిర్వహించారని, అందులో 103 సర్వీసులు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించి వారిపై అదిక లోడు కేసులు నమోదు చేసి, రూ.55 వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. దాడుల్లో డీఈ అంజనేయులు, ఏడీ ఈ.శ్రీనివాసులు, ఏఈ అజహర్ బాషా పాల్గొన్నారు.

ధూళిపూడిలో రెండు వరి కుప్పలు దహనం

నగరం: రెండు వరికుప్పలు దహనం చేసిన ఘటన మండలంలోని ధూళిపూడి చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన ఉదయభాస్కర్‌కు చెందిన రెండు ఎకరాల వరికుప్ప, శామ్యూల్‌కు చెందిన రెండు ఎకరాల వరికుప్పుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలిపోయినట్లు సమాచారం. గురువారం తెల్లవారుజాము సమయంలో ఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రతి ఏడాది వరి కుప్పులు దగ్ధమవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ రథసారథి సీఎం వైఎస్ జగన్

- అక్క చెల్లెమ్మల సమగ్ర అభివృద్ధే లక్ష్యం
- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గణేష్
- నాలుగో విడత చేయూత నగదు పంపిణీ

రేపల్లె రూరల్: మహిళల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ పేర్కొన్నారు. పట్టణంలోని పత్తిపాటి సీతారామయోగిని కల్యాణ మండపంలో వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు శాశ్వత ఉపాధి పొందేలా ఈ చేయూత నగదు ఉపయోగపడుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలోని ప్రతి మహిళలకు ప్రతి సంవత్సరం రూ.18,750 అందించటం జరుగుతుందని చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో నాలుగో విడత 15,993 మంది లబ్ధిదారులకు రూ.29.99 కోట్లు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు నాలుగు విడతలలో ఒక రేపల్లె నియోజకవర్గానికి నాలుగేళ్లలో రూ.101.82 కోట్ల లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ అయిందని వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీలతో పాటు అగ్రకులాలలోని పేద మహిళలకు ఆర్థిక చేయూతనిచ్చేలా ఈబీసీ నేస్తంను అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతోందని పేర్కొన్నారు. మహిళలకు చేయూత నగదు నమూనా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, టి.కాశీవిశ్వనాథగుప్త, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, డీఆర్‌డీఏ ఏపీఎం త్యాగరాజు, మెప్మా టౌన్ సీఎంఎం విజయ పాల్గొన్నారు.



వైఎస్సార్ చేయూత నమూనా చెక్కు అందజేస్తున్న సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్



భట్టిప్రోలులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, లబ్ధిదారులు

సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

భట్టిప్రోలు: వైఎస్సార్ చేయూత కార్యక్రమం పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేయూత లబ్ధిదారులు సీఎం ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రచారం ద్వారా వీక్షించారు. మండలంలో ఈ పథకం కింద 3657 మందికి రూ.6.85 కోట్లు లబ్ధిచేకూరింది. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మేలు

వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు

కొల్లూరు: సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టడం ద్వారా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేకుండా ప్రజల చెంతకే పరిపాలన తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని దోనేపూడిలో రూ.85.46 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌గా చెప్పారు. మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా దోనేపూడిలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.86 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే కేంద్రం, దోనేపూడి శివారు ఆలపాటినగరంలో రూ.20 లక్షలతో నిర్మించిన ఫుట్‌బ్రిడ్జిలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచులు వాగోలు గౌతమి, సూరపనేని వెంకటేశ్వరరావు, గొల్లపూడి వెంకటసుబ్బారావు, దోనేపూడి సొసైటీ బ్యాంక్ చైర్మన్ నిమ్మగడ్డ శివరామకృష్ణప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సూర్యదేవర రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ అయిల సుబ్బారావు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వెనిగళ్ల శ్రీను, కొమ్ము గోపి, సురేష్ పాల్గొన్నారు.



దోనేపూడి సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న వేమూరు సమన్వయకర్త అశోక్‌బాబు

శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



పెదపులివర్రులోని శ్రీ రాజరాజ నరేంద్రస్వామి దేవాలయానికి విద్యుత్ దీపాలంకరణ

భట్టిప్రోలు: మహా శివరాత్రికి శివాలయాలు ముస్తాబు అయ్యాయి. గురువారం అర్ధరాత్రి నుంచే శివాలయాల్లో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భట్టిప్రోలు మండలంలోని శివాలయాలు విద్యుత్ కాంతుల వెలుగులో విశేషంగా ఆకర్షిస్తున్నాయి. స్వామి వార్లను తెల్లవారుజామునే దర్శించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

వైభవంగా బాలకోటయ్య తిరునాళ్ల ప్రారంభం

రేపల్లె రూరల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అరవపల్లి బాలకోటేశ్వరస్వామి ఆలయంలో తిరునాళ్ల మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు స్వామివారికి ప్రత్యేక అభిషేక మహోత్సవాలు నిర్వహించటంతో పాటు రజిత ఆభరణాలు, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆనవాయితీగా తొలిరోజు ఆలయ పరిసర ప్రాంతాలు, గ్రామాలలోని పశువుల యజమానులు ఆలయం చుట్టూ తమ పశువులతో ప్రదక్షిణలు చేయించారు. అదేవిధంగా ఆలయ ఆవరణంలో గొల్లభామ పేరంటాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తిరునాళ్లకు రెవెన్యూ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

శివాలయంలో కల్యాణ మహోత్సవాలు

వెల్లటూరు(భట్టిప్రోలు): స్థానిక శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వరస్వామి గంగాపార్వతి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వార్ల త్రయాహ్నిక దీక్షా దివ్య కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. స్వామి వారిని పెండ్లి కుమారుడ్ని చేసి పూజలు నిర్వహించారు.



అరవపల్లిలో ప్రత్యేక పూజలు

నెమలి వాహనంపై శివన్న గ్రామోత్సవం

పెదపులివర్రు(భట్టిప్రోలు): స్థానిక శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రాజరాజ నరేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలలో భాగంగా గురువారం స్వామిని నెమలి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి మేకా సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపని అంజయ్య పర్యవేక్షించారు. శుక్రవారం స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దేశానికే ఆదర్శంగా జగనన్న పాలన

బజరంగ్ ఫౌండేషన్ అధినేత, వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో మురళీకృష్ణ

పొన్నూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని బజరంగ్ ఫౌండేషన్ అధినేత, పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తికి, వర్గానికి, వృత్తులకు, వ్యవసాయానికి, అగ్రవర్ణ పేదలకు సంక్షేమలు అందించి రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్బీకేలు, గ్రామ, వార్డు సచివాయాలు, వలంటీర్, రేషన్ పంపిణీ వ్యవస్థ వంటి విప్లవాత్మక కార్యక్రమాలపై అధ్యయనం చేసేందుకు పలు రాష్ట్రాల నుంచి అధికారుల బృందాలు రావడం గమనార్హమన్నారు. నవరత్నాలు అందుకున్న ప్రతి ఒక్కరు జగన్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలను పుణికి పుచ్చుకొని బజరంగ్ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలను చేస్తోందని వివరించారు. అందులో భాగంగా బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమం పొన్నూరులో కులమతాలకు, పార్టీలకు అతీతంగా నిర్వహించిన శిబిరంలో ప్రజలు వచ్చి కంటి పరీక్షలు, గుండె పరీక్షలు, ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకున్నారు. వీరిలో అవసరమైన వారికి యాంజియోగ్రామ్ కోసం శనివారం ఉదయం ప్రత్యేక వాహనంలో విజయవాడకు తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. జగనన్న సంక్షేమ పాలనలో గత సంవత్సర కాలంగా బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో కంటి సమస్యల నివారణకై నేత్రజ్యోతి కార్యక్రమంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఏడు పనిదినాల్లో కళ్లజోళ్ల పంపిణీ, మీ గుండె పదిలం కార్యక్రమంలో ఉచిత గుండె పరీక్షలు అవసరమైన వారికి యాంజియోగ్రామ్ నిర్వహించి సమస్య ఉన్నవారికి స్టంట్స్, బై పాస్ సర్జరీలు చేయించడం జరిగిందన్నారు. దివ్యాంగ దర్శిని కార్యక్రమంలో దివ్యాంగులకు ట్రై సైకిల్స్, జై పూర్ కాలు, వెస్ట్రన్ కమోడ్లు అందజేయడం జరిగింది. వృద్ధులు మహిళలు వికలాంగులను శిబిరానికి ప్రత్యేక వాహనాల ద్వారా తీసుకువచ్చి, పరీక్షలు నిర్వహించి తిరిగి పంపించడానికి ఏర్పాటు చేయడం పట్ల పొన్నూరు వాసులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె రూరల్: మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా గురువారం మహిళా చైతన్య ర్యాలీని ఆమెప్రారంభించారు. మహిళలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా అడుగులు వేస్తున్నారని, ఆకాశం చుట్టి వచ్చే స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. విద్యలోనూ, ఆటల్లోనూ, ఉపాధి ఉద్యోగ అవకాశాల్లోనూ రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ మహిళలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం విజయ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

భట్టిప్రోలు: మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి కోరారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో భట్టిప్రోలులోని మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి, సర్పంచి మోర్ల విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, సీసీ రజని, ఎంఎస్‌ఏ బి. శిరీష, పంచాయతీ కార్యదర్శులు శ్రీదేవి, అనూరాధ, పుష్పలత, వీఓఏలు మండే శివపార్వతి, దోవా ఇందిర, కె.ఉషారాణి, డి.భాగ్యలక్ష్మి, మహిళా పోలీస్ స్వాతి, ఏఎన్‌ఎం కుమారి, మహిళా ఆటోడ్రైవర్ పి.చంద్రలంక, ఎంఎస్‌ఏ కోశాధికారి ఎ.శ్రీదేవిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఎల్ శ్రావణ్‌కుమార్, ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, సీసీ డి. హనోకు పాల్గొన్నారు.

హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

భట్టిప్రోలు: మహిళల హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు కె.పద్మ కోరారు. స్థానిక కేఎస్‌కే బాలికల జూనియర్ కళాశాలలో సీఐటీయూ, యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో విష సంస్కృతికి వ్యతిరేకంగా పనిచేయాలని కరారు. కార్యక్రమంలో సర్పంచి దారా రవికిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యురాలు సీహెచ్ రామలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జేవీ రమణమ్మ, ఫజురున్నీస్సా, కేఎస్‌కే బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వెల్లటూరు హైస్కూల్ హెచ్‌ఎం కె.అరుణకుమారిలను ఘనంగా సన్మానించారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలు రమాదేవి, యూటీఎఫ్ మహిళా విభాగ నాయకురాలు కృష్ణప్రియ అధ్యక్షతన వహించారు.

కొల్లూరులో..

కొల్లూరు: మహిళలకు రాజకీయ రంగంతోపాటు, ఇతర రంగాలలో ప్రాధాన్యం ఇస్తూ వారిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందంజలో నిలుపుతోందని కొల్లూరు ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ అన్నారు. గురువారం కొల్లూరు మండలపరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష, సర్పంచి విజయ, ఎంపీడీఓ లక్ష్మీకుమారి, సీడీపీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కర్లపాలెం

కర్లపాలెం: మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఈఓపీఆర్డీ ఎలీషాబాబు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ సలీమా, ఎంఈఓ విజయశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరిని ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచి దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీలు గొర్ల కమల నాగలక్ష్మి, జమాయమ్మ, మండల పరిషత్ ఏఓ ఫైజుద్దీన్ పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగ



భట్టిప్రోలులో మహిళా కార్యదర్శులకు సన్మానం



మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు పద్మ



ఎంపీపీ వనజను సన్మానిస్తున్న దృశ్యం

బీసీలకు అధిక ప్రాధాన్యం

యడవూరు(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, బీసీలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యం కల్పించారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు తెలిపారు. అమృతలూరు మండలంలోని యడవూరులో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమ్మేళనం గురువారం రాత్రి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా అనేక పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు క్షేమమే ధ్యేయంగా పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలందరు దీవించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యలవర్తి సురేష్, నాని, నాగరాజు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.